05ATP30_05ATP30.qxd 30-10-2025 PM 11:43 Page 1



## బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు మాధవ్‌కు వినతి

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

జిఎస్‌టి అమలవుతున్నప్పటి నుండి ఆడిట్ పేరుతో కొంత మంది అధికారులు వ్యాపారస్తులను ఇబ్బందులు పెడుతున్నారని స్థానిక బిజెపి నాయకులు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎం మాధవ్‌కు వినతిపత్రం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ జిఎస్‌టిలో అధికారులతో సంబంధం లేకుండా ఆడిట్ జరిగే విధాన వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ స్పందిస్తూ ఈ విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు జంగంరెడ్డి అంకాల్‌రెడ్డి, అనంతపురం జిల్లా మాజీ పూర్వపు అధ్యక్షులు సింగరి లక్ష్మినారాయణ, తాడిపత్రిమార్కెట్ యార్డ్ మెంబర్ శేషానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి పేరం సూర్యనారాయణరెడ్డి, అనంతపురం జిల్లా వాణిజ్య సెల్ కన్వీనర్ శేషఫణి, తదితరులు పాల్గొన్నారు.

## టిబి పేషెంట్లకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ



టిబి పేషెంట్లకు కిట్లు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని టైలర్స్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్తాభారత్ అభిమన్యలో భాగంగా టిబి పేషెంట్లకు పౌష్టికాహారం కిట్లను గురువారం కౌన్సిలర్ టి.హుస్సేన్‌బాష 20 మంది టిబి పేషెంట్లకు వరుసగా 5వ నెల పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్ మాట్లాడుతూ టిబి పేషెంట్లు మాత్రలతో పాటు తగినంత పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే టిబి వ్యాధి నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్‌కుమార్, డాక్టర్ యశస్విని, డిపిఎస్ మహేశ్వరరెడ్డి, సౌందర్య, బాలఓబుల్, పుల్లయ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పరమేశ్వర్‌రెడ్డి కుటుంబసభ్యుల ఖాతాలో రూ.2 లక్షలు జమ

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త



ప్రీమియం మొత్తం జమ చేసిన దృశ్యం

ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద వద్దిరెడ్డి గారి పరమేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాడిపత్రి మెయిన్ బ్రాంచ్ వారు 2 లక్షల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. వద్దిరెడ్డి గారి పరమేశ్వర్‌రెడ్డి మూడు నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందారు. బ్యాంకులో 436 ప్రీమియం సేవింగ్స్ ఖాతా ద్వారా కట్టినందువలన ఈ బీమా సౌకర్యం పొందగలిగినట్లు స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాధాకృష్ణగుప్తా తెలిపారు.

## 36 మద్యం బాటిళ్లు స్వాధీనం

పెద్దవడుగూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

మండలంలోని చిత్రచేడు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుపై గురువారం ఎస్ఐ ఆంజనేయులు సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. గ్రామంలో అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న సురేష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద 36 ఆంధ్ర మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## జాతీయ త్రోబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన రంజిత్ కుమార్‌ను అభినందించిన గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు



విద్యార్థిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా గాండ్ల సంఘం మహిళా అధ్యక్షురాలు లలితమ్మ రామ్మోహన్ కుమారుడురంజిత్,కుమార్, గుజరాత్ లో నిర్వహించిన 33 వ జూనియర్ బాలుర జాతీయ త్రోబాల్, ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి,జిల్లాకు, అనంత రూరల్ మండలానికి, రాచాన పల్లి పంచాయతీకి పేరు తీసుకురావడంతో అటు విద్యార్థి తల్లిదండ్రులు లలితమ్మ రామ్మోహన్, జిల్లా అఖిల తేయాకుల గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు బంధుమిత్రులు కాలనీ ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅనంతపురం అనంతపురం జిల్లా అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ పరిధిలోని ఏరా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యనభ్యసించే ముగ్గురు బాలురులు, మరియు ముగ్గురు బాలికలు విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి, అటు తల్లిదండ్రులకు, ఇటు కోచ్‌తోపాటు పాఠశాలకు ఎంతోపేరు తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు మరింత ప్రతిభ కనబరిచి ప్రపంచ స్థాయి పోటీల్లో పాల్గొనాలనికోరుకోవడంజరుగుతుందన్నారు. పోటీలు ముగించుకొని విచ్చేసిన విద్యార్థి రంజిత్ కుమార్ కు గురువారం అనంతపురం రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ బిఎన్ఆర్ కాలనీలో రంజిత్ కుమార్ తల్లిదండ్రులు, జిల్లా అఖిల తేనేకుల గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు, కాలనీ ప్రజలు ఘన సన్మానించారు. తల్లిదండ్రులు లలితమ్మ రామ్మోహన్, జిల్లా అఖిల తేయకుల గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు, బంధువులు ప్రతిభ కనిపించిన విద్యార్థులకు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. జాతీయ త్రో బాల్ పోటీల్లో ఏరా పాఠశాల విద్యార్థులు బాలుర విభాగంలో మూడవ స్థానం, బాలికల విభాగంలో నాల్గవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కైవసంచేసుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ మా తల్లిదండ్రులు,త్రో బాల్,కోచ్,రాజు, సరళ ఎంతో ప్రోత్సాహం, పాఠశాల చైర్మన్ అరుణ్ కుమార్ రెడ్డి సహకారం ఎంత ఉందని తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని, క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని తెలియ జేసి విద్యార్థినీ విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అఖిల భారత తేయాకుల గాండ్ల సంక్షేమ సంఘం సెక్రటరీ పసుల వెంకట్ రాముడు ట్రెజరర్ గవ్వలలక్ష్మీనారాయణ మాజీ డైరెక్టర్ నరసయ్య జిల్లా యువజన కన్వీనర్ పసుల శ్రీనివాసులు సహకార కార్యదర్శి పార్నపల్లి రామాంజనేయులు, విద్యా కమిటీ నెంబర్ పూర్ణపల్లి రవి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టపర్తి గంగాధర్ పార్నపల్లి సంజీవ్ కుమార్ ముత్యాల ఆదినారాయణ నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రుద్రమనాయుడు 55వ పుట్టినరోజు సందర్భంగా ఆయన భార్య లక్ష్మీ, కుమారుడు ఉమేష్‌తో కలిసి అగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గొర్తి ఉమేష్, దామినేని నరసింహచౌదరి, హాజీమస్తాన్, హాజీ పీరా, తెల్లాకుల వెంకటేష్, పత్తికొండ బాలు, ఫైబర్ చందు, మహమ్మద్‌రఫీక్, పామిశెట్టి గోపి, కోడూరు నీలకంఠరెడ్డి, డేవిడ్, చికెన్‌షాప్ వల్లి, నరసింహ, శాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాలదారులకు భిక్ష ఏర్పాటు

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త



పూజలో పాల్గొన్న నాగూర్ షరీఫ్

వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా మహిళా కార్యదర్శి నాగూర్ షరీఫ్ యల్లనూరు రోడ్డు చౌడమ్మ గుడి దగ్గర వున్న 8వ అడ్డరోడ్డు జయనగర్ కాలనీ, షరీఫా వాటర్ ప్లాంట్ వద్ద గురువారం మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శివ పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శివస్వాములు, అయ్యప్పస్వాములకు, భవానీలకు, ఆంజనేయస్వామి మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు.

## తాగునీటిని అందించండి మహాప్రభో

అమడగూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త



నీటిని తెచ్చుకుంటున్న వృద్ధురాలు

మండలంలోని చినగానపల్లి పంచాయతీ ఆకులవారిపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలు కుటుంబాలు వాపోతున్నాయి. ఆకులవారిపల్లి గ్రామంలోని కోటగడ్డలోని పలు కుటుంబాలు పది రోజులుగా నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటూ బిందెలతో వ్యవసాయ బోర్ల వద్ద అక్కడక్కడ నీటిని తెచ్చుకుంటూ అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

## మా వైకాపా జండాను ఉపయోగించుకొని ఎంపీపీ పదవి దక్కించుకున్నారు



సిఐకి వినతి పత్రం అందజేస్తున్న వైకాపా నాయకులు

బుక్కరాయసముద్రం అక్టోబర్ 30 ప్రభాతవార్త



విలేకర్లతో మాట్లడుతున్న జడ్పిటీసీ నీలం భాస్కర్

బుక్కరాయసముద్రం మండల ప్రజాపరిషత్ లో ఎంపీపీ పై అవిశ్వాస తీర్మాణం జరగాల్సి ఉంది ఇందులో వైకాపా 13 మంది ఎంపీటీసీలు టిడిపి ఎంపీటీసీలు 5 మంది ఉన్నారు. వైకాపా ఎంపీటీసీ శిరీష కనిపించలేదని గురువారం బుక్కరాయసముద్రం సిఐ పుల్లయ్యకు జడ్పిటీసీ నీలం భాస్కర్,మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు వినతి పత్రం అందజేవారు.అనంతరం వైకాపా నాయకులు విలేకర్లతో మాట్లడుతూ ప్రస్తుతం ఎంపీపీగా కొనసాగేవారు కూడ గతంలో వైకాపా నుండి గెలుపొందిన వారే అప్పటి ఒప్పందం ప్రకారం కాలవ వెంకటలక్ష్మి సునీతకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ముందుగా దాసరి సునీత ఎంపీపీగా కొనసాగుతున్నారు. వారు ఎంపీపీ పదవికి రాజీనామ చేయకుండ పదవిలో కొనసాగుతుంటే వైకాపా కు సంపూర్ణ మద్దతి ఉందని ఎంపీపీ పై అవిశ్వాసం పెట్టడం జరిగింది.కూటమి ప్రభుత్వం రాజకీయ విలువలను దిగదార్చి వైకాపా ఎంపీటీసీ 3 శిరీష కు డబ్బు ఆశచూపి ప్రలోభాలకు గురిచేసి మానుండి గత నాలుగు రోజుల క్రితం దూరంచేశారు.ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రాజకీయ విలువలను దిగదార్చి మా వైకాపా జెండాను ఉపయోగించుకొని వైకాపా నుండి గెలు పొందిన వారికే ఎంపీపీ పదవి కట్టబెట్టడం జరైయిందికాదు,కూటమి ప్రభుత్వనికి జెండా అజెండా ఏమాత్రంలేదన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

## శ్రీసాయినాథునికి పంచామృతాభిషేకాలు

యల్లనూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## విత్తన పప్పుశనగ కోసం రైతులు నమోదు చేసుకోండి

- మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా

యాడికి, అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని రైతులు విత్తన పప్పుశనగ కోసం శుక్రవారం నుండి అన్ని రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని గురువారం మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నుండి రైతుల రిజిస్ట్రేషన్ సేవల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. ఒక క్వింటాల్ పప్పుశనగ పూర్తి ధర 7800 రూపాయలు కాగా రాయితీ 1950 రూపాయలు పోను రైతు వాటా 5850 రూపాయలు చెల్లించాల్సి వుంటుందన్నారు. రైతులు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకునేందుకు తప్పనిసరిగా సెల్‌నెంబర్, ఆధార్‌కార్డు తప్పకుండా తమతో పాటు తీసుకురావాలన్నారు. మండలానికి 600 క్వింటాళ్ల విత్తన పప్పుశనగ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతులు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి తెలియచేశారు.

## బాల్యవివాహం అడ్డుకున్న వన్‌టౌన్ సీఐ

- చిన్న వయసులో వివాహం ఆరోగ్యపరమైన, చట్టపరమైన సమస్యలకు దారితీస్తుందని హెచ్చరిక

- యువతలో చైతన్యం నింపుతున్న మానవతా సీఐ

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 30 ప్రభాతవార్త



టౌన్ సిఐ వెంకటేశ్వర్లు

వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న బాల్యవివాహాన్ని సకాలంలో అడ్డుకుని, చిన్నారి భవిష్యత్తును కాపాడిన వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు మరోసారి మానవతకు నిదర్శనంగా నిలిచారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న ఆయన, అక్కడ జరుగుతున్న బాల్యవివాహాన్ని నిలిపివేశారు. బాల్యవివాహం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని వివరిస్తూ సంబంధిత కుటుంబాలకు సీఐ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. చిన్న వయసులో వివాహం చేసుకోవడం వలన ఆరోగ్యపరమైన సమస్యలు మాత్రమే కాకుండా చట్టపరమైన చర్యలు కూడా ఎదుర్కోవలసి వస్తుంది. బాలల విద్య, భవిష్యత్తు ముఖ్యం పెళ్లి కాదు అని సీఐ వెంకటేశ్వర్లు వారికి సర్ది చెప్పారు.ఇక యువతలో పెరుగుతున్న అజాగ్రత్త, తప్పుడు నిర్ణయాల వల్ల బాల్య వివాహాలు మళ్లీ పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు . సమాజంలో అవగాహన కల్పించేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.పోలీస్ శాఖ మాత్రమే కాదు, ప్రతి పౌరుడు కూడా బాల్యవివాహాల నివారణలో భాగస్వామి కావాలని సీఐ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

## బాగేపల్లిపై బాబురెడ్డిది ప్రత్యేక ముద్ర..!

- మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఆయన దేహం ఎక్కడున్నా ఆత్మ మాత్రం బాగేపల్లిపైనే ఉంటుందని సంతాపసభలో రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..కర్నాటక కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకుడు మాజి మునిసిపల్ చైర్మన్, కోలార్ జిల్లా పరిషత్ మాజి ఫ్లోర్‌లీడరు బాబురెడ్డి బాగేపల్లిలో ప్రత్యేకముద్ర వేసుకున్నాడని రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కొనియాడారు. గురువారం బాగేపల్లిలో బాబురెడ్డి సంతాపసభ ఏర్పాటు చేశారు. హాజరైన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి. ముందుగా బాబురెడ్డి చిత్రఫటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. బాబురెడ్డి ఇక్కడి ప్రజలకు చేసిన సేవలు శాస్వతంగా గుర్తుండి పోతాయన్నారు. ఆయన దేహం ఎక్కడున్నా ఆత్మ మాత్రం బాగేపల్లి మీద ఉంటుందన్నారు. ఆయన అనారోగ్యానికి గురై చివరి రోజుల్లోనూ బాగేపల్లికి చెందిన పలు అంశాలు, పలువురి గురించి గుర్తు చేసుకున్నారు. చివరి దశలో అనంతపురం తీసుకెళ్లి పోరబాటు చేశామా? అనిపించింది. చివరి 5 సంవత్సరాలు బాగేపల్లిలోనే గడిపి ఉంటే బాగుండేది. కర్నాటక రాష్ట్ర రాజకీయాల్లో బాబురెడ్డి తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. క్రమశిక్షణ, అందరినీ ఆదరించడం అనే అంశాలను ఆయన నుంచి నేర్చుకున్నామన్నారు. ఇక్కడే ఉండి చదువుకోవడం వల్ల బాగేపల్లి నియోజకవర్గంలో చాలామందితో నాకు పరిచయాలున్నాయి. మా మామ భౌతికంగా లేకపోయినా ఆయన లోటును నావంతుగా భర్తీగా చేస్తా. ఇక్కడి ప్రజలు, నాయకులతో స్నేహబంధాలను కొనసాగిస్తా అన్నారు.

## స్కిల్ కాలేజీ సెంటర్‌ను సందర్శించిన జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ టి.శైలజా



శిక్షణకు వచ్చిన యువతి యువకులతో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ టి.శైలజా

అనంతపురం, అక్టోబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ-సీడాప్ ద్వారా నిర్వహిస్తున్న స్థానిక రాప్తాడు రోడ్డులో ఉన్న టిటిడిసి సెంటర్‌లో నిర్వహిస్తున్న స్కిల్ కలేజీ సెంటర్ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ టి.శైలజా సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ అభ్యసించడానికి కొత్తగా వచ్చిన యువతీ యువకులకు యూనిఫాంతోపాటు ట్రైనింగ్ కిట్ పంపిణీ చేశారు. యువతీ యువకులతో సంభాషిస్తూ యువత తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడానికి సీడాప్ ఒక వారధిలాగా నిలబడుతుందని కావున యువత ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ కాలములో శిక్షణ తీసుకొని ఉపాధి పొంది స్వశక్తితో వారి కాళ్లపై నిలబడి తల్లిదండ్రులకు అండగా నిలవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సూర్యనారాయణ, సీడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ రూరల్ మండలం కార్యవర్గం ఎంపిక




నూతనంగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఎపిటిఎఫ్ అనంతపురం రూరల్ మండలం కార్యవర్గ సమావేశం గురువారం స్థానిక ఉపాధ్యాయ భవన్ అధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, రాష్ట్ర పూర్వ కార్యదర్శి నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు నరేష్‌కుమార్, సర్దార్‌వలి ఆడిట్ కన్వీనర్ వన్నప్ప మండలంలోని ఎపిటిఎఫ్ కార్యకర్తలు, 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు గురించి చర్చించడం జరిగింది. తర్వాత మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ఎస్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలందు మండల గౌరవాధ్యక్షులుగా జి రంగారెడ్డిని, మండల అధ్యక్షులుగా కలిముల్లాని, వైస్ ప్రెసిడెంట్లుగా ఆదినారాయణ స్వామి, కుళ్లాయప్ప, ప్రవీణ్‌ను, ప్రధాన కార్యదర్శిగా ఓబన్నని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యదర్శులుగా గోపాల్ నాయక్, గీతావాణి, కుళ్లాయి బాబు, రామక్కలను ఆడిట్ కన్వీనర్లుగా నాయుడు శ్రీనివాసులు ఇంద్రాణిలను, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్ సూర్యనారాయణ, డి.ఓబులేసు, మంజునాథ, ఎన్.షేక్షావలి, వన్నూరప్ప, బి.మోహన్ రెడ్డి, ఏ.శారద దేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

అమడగూరు, అక్టోబర్ 30 ప్రభాతవార్త

నవంబర్ 1వతేదీన తలపెట్టిన దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షులు యనమల గంగులప్ప పేర్కొన్నారు. ఆమడగూరు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో గురువారం మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దళితుల మాదిగ రిజర్వేషన్ పోరాడు సమితి మండల నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడిని ఖండిస్తూ నవంబరు 1వ తేదీ శనివారం హైదరాబాద్‌లో తలపెట్టనున్న నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంపిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రుద్రపోగు సురేష్ మాదిగ, శ్రీసత్యసాయి జిల్లా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు లాయర్ పలక ఆంజనేయులు ఆదేశాల మేరకు అమడగూరు మండలంలోని 10 గ్రామ పంచాయతీల్లోని 22 గ్రామాల్లోని దళితులు దళితుల ఆత్మగౌరవ నిరసన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు పేట సురేష్, దండు ఉత్తప్ప, మండల ప్రధాన కార్యదర్శి వానెల్ల దొడ్డేప్ప, గౌరవ అధ్యక్షుడు రామాంజ నేయులు, ఆమడగూరు గ్రామ కమిటీ అధ్యక్షులు వానిల్లు రవిచంద్ర, ఉపాధ్యక్షుడు తుమ్మల బురుజు ఆదినారాయణ, గుండువారిపల్లి గౌరవ అధ్యక్షులు జనసేన పాత్రికేయుడు కటికి గంగాద్రి, మామిడిమేకలపల్లి గౌరవ అధ్యక్షులు మద్దె రమేష్, మండల కార్యవర్గసభ్యులు,ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాప్‌లో తనిఖీలు

- 26 లక్షల విలువ చేసే ఎరువులను సీజ్ చేశాం

- ఏడిఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్.

అనంతపురం రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త



ఎన్ ఆర్ ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు.

కననసపల్లి మండలం బోయవాండ్ల కొట్టాల గ్రామం రైతు మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా వ్యవసాయ అధికారి వారి ఆదేశాల మేరకు కళ్యాణ్ దుర్గం రోడ్ లోని ఎన్.ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణం సహాయ వ్యవ సాయ సంచాలకులు జిఎం అల్తాఫ్ అలీఖాన్, మండల వ్యవసాయ అధికారి అనంతపురం వారైనటువంటి వెంకటకుమార్ సంయుక్తంగా నిర్వహించిన తనిఖీలు దుకాణం దారులు ఎటువంటి ధరల పట్టిక లో స్టాకును పొందు పరచలేదు అదేవిధంగా స్టాక్,రిజిస్టర్, కానీ బిల్లుబుక్ గాని నిర్వహించలేదు, అదే విధంగా మూడు కంపెనీలకు చెందినఎరువులను ,ఎరువులకు ప్రభుత్వము అనుమతి లేదు అదే విధంగా మూడు ఆటోలలో కోరమాండల్ కంపెనీ కి చెందిన 120 బస్తాల కాంప్లెక్స్ ఎరువు ఎటువంటి బిల్లులు లేకుండా ఉండడంను గమనించి పై ఎరు వులను విలువ దాదాపుగా 26 లక్షలు విలువగల ఎరువులను సీజ్ చేసి అదే విధంగా ఆ మూడు ఆటోలను తగు భద్రత నియత్తము రూరల్ పోలీస్ స్టేషన్, వారికిఅప్పజెప్పడమైనది అంతేకాక దుకాణం దుకాణం దారునిపై తదుపరి చర్యలుతీసుకోవాల్సిందిగా రూరల్ పోలీస్ స్టేషన్లో మండల వ్యవసాయ అధికారి వారు ఫిర్యాదు చేసి ఉన్నారు. అదే విధంగా దుకాణందారునిపైన షోకాస్ నోటీస్ నోటీసు జారీ చేయడం జరిగిందని, అదే విధంగా దుకాణం లో బేయరు కంపెనీ కి చెందిన సోలమన్ 20 లీటర్ల,ఓబేరాన్ 9.5 లీటర్ల క్రిమి సంహారక మందులకు ఇన్వాయిస్ లేనందున 1,13150/విలువ గల క్రిమిసంహారక మందుల ను సీజ్ చేసామన్నారు.

## వర్షం నీరు చేరిన కాలనీలో వేగంగా సూపర్ క్లోరినేషన్, పారిశుద్ధ్య పనులు

- పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో పి. దివాకర్, కార్యదర్శి యు. హిదయ తుల్లా



వర్షం నీరు చేరిన ప్రాంతంలోని చెత్తను శుభ్రం చేయిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్రపంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రభావితమైన రుద్రంపేట పంచాయితీ విశ్వశాంతినగర్‌లో గురువారం సూపర్ క్లోరినేషన్, సూపర్ శానిటేషన్,పనులుచేపట్టారు. ఈ పనులను మండల ఎంపీడీవో పి.దివాకర్, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యూ.హిదయతూల్లా దగ్గరుండి వైద్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులతో పనులుచేయించారు.కాలనీలోని తాగునీటి ట్యాంకు, మురికి కాలువలను శుభ్రం చేయించి. క్లోరినేషన్ చల్లించారు. వర్షపు నీరు నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం ,దోమలు పెరగకుండా అబేట్ కెమికల్ పిచికారి చేయించారు.ఈ కార్యక్రమంలోగ్రేడ్5పంచాయతీ కార్యదర్శి కళ్యాణి, ఇంజనీరింగ్ సహాయకులు కులశేఖర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది చందన, సరోజమ్మ, రవికుమార్ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి పోటీలలో ప్రతిభ చాటిన ఎన్‌పికుంట విద్యార్థినీలు

నంబులపూలకుంట, అక్టోబర్ 30 ప్రభాతవార్త



ఎంపికైన క్రీడాకారులు

కదిరిలో గురువారం నిర్వహించిన ఎస్‌జిఎఫ్ డివిజనల్ స్థాయి పోటీలలో ఎన్‌పి కుంటకు చెందిన అండర్-17 కబడ్డీ బాలికల జట్టు మొదటి స్థానం సాధించారు. ఎన్‌పి కుంట జట్టు నుండి వి శిరీష, రాధిక, షబానా, జ్యోతి, జడ్.పి.హెచ్.ఎస్ టిఎన్ పల్లి మహేశ్వరి,మమత కేజీబీవీ క్రీడాకారులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ హెచ్ఎం ఎ.వెంకటేశ్వరులు మాట్లాడుతూ.. మా పాఠశాలకు చెందిన విద్యార్థినీలు మంచి ప్రతిభ కనబరిచి ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉందని, ఇదే విధంగా వీరు మరింత ఎత్తుకు ఎదిగా పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. టీచర్లు మాధవరాచి, మహేంద్ర రెడ్డి, ఆనంద్ అభినందనలు తెలియజేశారు.

06ATP27_06ATP27.qxd 30-10-2025 PM 10:35 Page 1



# రాయితీ ద్వారా రైతులకు జిప్సం పంపిణీ

అగళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త


పంపిణీ చేస్తున్న జడ్పిటిసి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తదితరులు

మండలంలోని రైతులకు రాయితీ ద్వారా జిప్సం పంపిణీ చేసినట్లు ఏఓ నాగరాజు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ పంపిణీ చేశారు. రైతులకు రాయితీ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. అగళి, ఇనగలూరు రైతు సేవా కేంద్రం ద్వారా 10 టన్నుల చొప్పున 20 టన్నుల జిప్సం అందుబాటులో ఉందని, జిప్సంలో క్యాల్సియం, గంధకం అధికంగా ఉంటుందని, వీటిని వాడటం వల్ల నేలలో ఉన్న స్థూల పోషకాలు నత్రజని, బాస్వరం, పోటాష్, సూక్ష్మపోషకాలు ఐరన్, జింక్, మిగతా పోషకాలు పంటలకు అవసరం మేరకు లభ్యమయ్యే విధంగా జిప్సం చేస్తుందని, జిప్సంలో క్యాల్సియం, గంధకం అధికంగా ఉండటం వల్ల ముఖ్యంగా వేరుశనగ పంటకు పూత దశ సమయంలో ఎకరాకు 200 కెజిలు వేసినట్లు అయితే నేల మెత్తగా మారి చాలా ఉపయోగపడి ఊడలు ఎక్కువగా దిగి కాయల నాణ్యత, నూనెశాతం పెరుగుతుందని, పంట దిగుబడి కూడా అధికంగా వస్తుందని తెలిపారు. మిగతా పంటలకు నేలను మెత్తగా చేయడం ద్వారా నీటిని పట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని, మిగతా రకాల స్థూల, సూక్ష్మ పోషకాలు కూడా పంటలకు అవసరమైన మోతాదులో అందుతాయని, తద్వారా పంటల దిగుబడి పెరుగుతుందని, కాబట్టి రైతు సోదలందరూ వినియోగించుకోవాలన్నారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్‌కార్డు తీసుకుని అవసరమైన మేరకు మాత్రమే తీసుకోవాలన్నారు. రాయితీ పోను 50 కెజిల బస్తా 200 రూపాయలు ఇచ్చి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు శివలింగప్ప, మాజీ ఎంపిపి బసవరాజు, నాయకులు మారుతి, నాగరాజు, నందీష్, రంగనాథ్, సత్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ

అగళి, అక్టోబర్ 30 ప్రభాతవార్త


పంపిణీ చేస్తున్న జడ్పిటిసి, ఎంపిపి, సింగిల్ విండో అధ్యక్షులు

మండల కేంద్రమైన అగళి వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు యరియా పంపిణీ చేశారు. జడ్పిటిసి ఉమేష్, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, ఎంపిపి రేణుకా కామరాజు, మాజీ ఎంపిపి బసవరాజు నాయకులు రైతులకు సబ్సిడి ధరలతో 280 బస్తాల ప్రకారం యూరియాను పంపిణీ చేశారు. రైతులకు అవసరమైన ఎరువులు పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఎరువులతోపాటు రైతులకు విరివిగా రాబోవు రోజుల్లో రుణాలను అందిస్తామని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, మాజీ సర్పంచులు రవికుమార్, శివలింగప్ప, నాయకులు మారుతి, కరియన్న, నందీష్, సిఇఒ బోజన్న, ఆయకట్టు సంఘం అధ్యక్షులు మల్లిక, రామచంద్రారెడ్డి, ఏఓ నాగరాజు, నర్సాంబుది నాగరాజు, చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

# దేవగానపల్లి కాలనీ విద్యుత్ సమస్య పరిష్కరించిన ఏ ఈ

అమరాపురం అక్టోబర్ 30ప్రభాతవార్త

వార్త ప్రభావం


ట్రాన్స్ఫార్మర్ అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలో తమ్మడేపల్లి పంచాయతీ దేవగానపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్యను పరిష్కరించడానికి అమరాపురం విద్యుత్ ఏఈ సిద్దేశ్వర ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ను గురువారం అందజేశారు. గత మూడు రోజులక్రితం వార్త దినపత్రిక లో విద్యుత్ లో వోల్టేజ్ కారణంగా అంధకారంలో కాలోనీలు అనే కథనాన్ని ప్రచురించడం విధితమే. ప్రతినిత్యం రాత్రి వేళలో బయటికి రాలేని పరిస్థితి నెలకొన్నట్లు ఆయా కాలనీలోనీ ప్రజలు పేర్కొన్నారు. ఇది సమస్య పరిష్కారానికి కృషిచేసిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తికి, విద్యుత్ సిద్దేశ్వర కు మాజీ ఎంపిటిసి లింగరాజు మరియు కాలనీ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దిగుబడి అంచనా నిమిత్తమే పంట కోత ప్రయోగాలు

బత్తలపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త


పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

ఖరీఫ్ సీజన్లో రైతులు సాగు చేసిన వేరుశనగ పంటలో దిగుబడి అంచనా నిమిత్తం పంట కూత ప్రయోగాలు నిర్వహిస్తున్నట్లు ఏ.ఎస్.ఓ కే ఎల్ ఎన్ శర్మ తెలిపారు. గురువారం మండలంలోని గరిసన పల్లి గ్రామములో సర్వే నంబర్ 111 అనంతమ్మ పొలంలో 5,5 మీటర్ల కొలతలతో పంట కోత ప్రయోగాలు నిర్వహించగా దిగుబడి 2కేజీ ల460 గ్రాములు, అదేవిధంగా ఈరప్ప 148పొలం లో దిగుబడి 1.050గ్రాములు వచ్చినట్లు ఏ ఎస్ ఓ కే ఎల్ ఎన్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో రవి కుమార్, విఏఏ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మడకశిర ఎస్ఐగా లావణ్య బాధ్యతలు చేపట్టారు

మడకశిర టౌన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త

మడకశిర అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా లావణ్య గురువారం బాధ్యతలు తీసుకున్నారు. వీఆర్‌లో ఉన్న లావణ్యను పోలీస్ ఉన్నతాధికారులు మడకశిర పోలీస్ స్టేషన్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఈమె అగళి ఎస్ ఐగా కూడా పని చేశారు. ఈసందర్భంగా ఎస్సై లావణ్య మాట్లాడుతూ: అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు.

# ధర్మవరంలో నేడు మంత్రిసత్యకుమార్ పర్యటన



ధర్మవరంటౌన్, అక్టోబరు 30 ప్రభాతవార్త

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరంలో పర్యటించనున్నట్టు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా పట్టణంలో నిర్వహించే ఐక్యత యాత్రలో పాల్గొంటారన్నారు. ఈ యాత్ర ప్రధాన కూడలిలో సాగుతుందన్నారు. అనంతరం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి అందుబాటులో ఉంటారన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

ధర్మవరం రూరల్ అక్టోబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని గొట్లూరు గ్రామం బిందెల ఫ్యాక్టరీ వద్ద మంగళవారం రాత్రి రాత్రి 7 గంటల సమయంలో గుర్తు తెలియని వాహనం 50 సంవత్సరాల గుర్తు తెలియని వ్యక్తిని గుద్ది వెళ్ళిపోయినది. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిని గమనించిన గ్రామస్తులు చికిత్స నిమిత్తం అంబులెన్స్ ద్వారా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికితరలించడమైనది. రెండు రోజులపాటు చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు వైద్యులు నిర్ధారించినట్లు ధర్మవరం ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఘటనపై పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు మృతుడు సంబంధించి వివరాలకు ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు లభించలేదు మార్చరీలో ఉన్న మృతుడి ఆనవాళ్లు గుర్తించిన వారు సిఐ 9440796832 ఎస్ ఐ 9440796834 ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు

# వృథా నీటిని మళ్లించుకున్న రైతులు

బత్తలపల్లి, అక్టోబర్ 30 ప్రభాతవార్త


వృథా నీటిని అప్పరాచెరువుకు మళ్లించుకుంటున్న రైతులు

చెరువు నిండి చిత్రావతి నదిలోకి వృధాగా వెళుతున్న నీటిని గుర్తించిన రైతులు చేయి చేయి కలిపి ఇసుక మూటలతో అడ్డుకట్ట వేసి చెరువులోకి మళ్లించుకున్నారు. ధర్మవరం మండలం గొట్లూరు చెరువు నిండడంతో మరవపారుతోంది. బత్తలపల్లి మండలంలోని అప్పరాచెరువు గ్రామానికి చెందిన రైతులు చిత్రావతి నదిలోకి వృధాగా వెళుతున్న చెరువు నీటికి బిజెపి మాజీ మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప ఆధ్వర్యంలో రైతులు ఇసుక మూటలతో అడ్డుకట్ట వేసి మండలంలోనే అతిపెద్ద చెరువు అయిన అప్పరాచెరువుకు మళ్లించారు. అప్పరాచెరువు నిండితే చెరువు కట్టకింద నున్న వందలాది ఎకరాలు సాగులోకి రావడమే కాక భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పరాచెరువు నిండితే మండలంలోని జ్వాలాపురం, కోడెకండ్ల, రామాపురం, ఉప్పర్లపల్లి, గుమ్మలకుంట, తంబాపురం, గంటాపురం తదితర గ్రామాలతో పాటు తాడిమర్రి మండలంలోని పలు గ్రామాలలో భూగర్భ జలాలు పలువురు రైతులు పేర్కొన్నారు. వృతా నీటిని చెరువుకు మళ్ళించడంలో అప్పరాచెరువు, గంటాపురం, గుమ్మలకుంట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# శీతాకాలంలో ఎంతో మందికి ఉపాధి సీతాఫలం

పేదవాడి ఆపిల్ కానీ నేడు ఆపిల్ కంటే ధర ఎక్కువే!

మడకశిర అక్టోబర్ 30 ప్రభాతవార్త;



శీతాకాలంలో ఎంతో మంది పేదవారి వ్యాపారానికి, పేదవారి ఉపాధికి ఈ సీతాఫలం ఎంతో ఉపయోగపడుతోంది. ప్రకృతి సహజ సిద్ధమైన పంట ఎవరు విత్తు నాటి పంట పండించవలసిన అవసరం లేని ప్రకృతిలో లభించే అమృత ఫలం ఈ సీతాఫలం. ఒకప్పుడు వ్యవసాయ భూములలో, అటవీ ప్రాంతాలలో ఎక్కడ పడితే అక్కడ పంట పండే సీతా ఫలం నేడు ఆపిల్ కంటే ధర ఎక్కువగా పలుకుతోంది. ప్రకృతి వరంగా లభించే ఈ పంటకు మార్కెట్‌లో మాత్రం డిమాండ్ ఎక్కువే. ఈసీతాఫలం పండు రుచితో పాటుగా వెంటనే శక్తి నిచ్చే ఏకైక పండు. ఇందులో విటమిన్లతో పాటు అనేకరకమైన పోషక పదార్థాలు ఉన్నాయని పెద్దలు చెబుతారు. సీతాఫలం పండ్లు శీతాకాలం ప్రారంభము అక్టోబర్ మాసం నుండి ఇంచుమించు డిసెంబర్ వరకు అంటే దాదాపుగా రెండునెలలపాటు లభిస్తుంది. ఈసీతాఫలం మడకశిర ప్రాంతంలో ఎక్కువగా లభించే ప్రకృతి సిద్ధమైన పంట. ఈ సీతాఫలాన్ని అమృతఫలంగా రోగ నిరోధక శక్తినిగా, ఆరోగ్యప్రదాయినిగా అభివర్ణిసారు. ఈశీతాకాలంలో లభించే సీతాఫలం ఆరగించడం వల్ల అనేక రకాలుగా ఆరోగ్య పరంగా మనిషికి ఎంతో ఉపయోగపడుతుందని జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని, గుండె ఆరోగ్యంను మెరుగుపరుస్తుందని, అలాగే మానసిక ఒత్తిడిని తగ్గిసుందని, చర్మాన్ని రక్షింస్తుందని, కంటికి మేలు చేస్తుందని, కేశ సంరక్షణకు ఎంతో ఉపయోగపడుతందని అంటారు. కాబట్టి సీతాఫలాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రభుత్వాస్పత్రిలో రోగులకు అన్నదానం

ధర్మవరంటౌన్, అక్టోబరు 30 ప్రభాతవార్త


రోగులకు అన్నదానం చేస్తున్న యువర్స్ పౌండేషన్ సభ్యులు

పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో 260 మంది రోగులకు యువర్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పౌండేషన్ పట్టణ అధ్యక్షుడు శీలానాగేంద్ర మాట్లాడుతూ.... ప్రతి గురువారం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వాస్పత్రికి ప్రతి రోజు గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యంకోసం వచ్చి ఆస్పత్రిలోనే అడ్మిట్ అయి చికిత్సలు పొందుతుంటారు. అయితే రోగులకు సహాయకులుగా వచ్చిన వారు చాలా మంది ఆర్థికసమస్యలతో ఇబ్బందులుపడుతున్నట్టు గమనించి ప్రతీ వారం దాతల సహకారంతో అన్నదానం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువర్స్ పౌండేషన్ సభ్యులు పీఆర్సీ గుప్తా, మోహన్, గర్రె రమేశ్బాబు, లోకేశ్ పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో గోపష్టమి పూజలు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గోపష్టమి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి సంయోజక్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం గోపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. పలువురు మాట్లాడుతూ హిందూ సాంస్కృతి, సంప్రదాయాన్ని ఆచరించి సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉరవకొండ, విడపనకల్లు, బెలుగుప్ప మండలాలకు నూతన 108 అంబులెన్సులు..!

-ఆయా మండలాలకు చేరిన నూతన అంబులెన్సులు, హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఉరవకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త


ఉరవకొండకు చేరిన ఉరవకొండ, విడపనకల్లు మండలాల నూతన 108 అంబులెన్సులు

వార్త ప్రభావం

ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, బెలుగుప్ప మండలాలకు నూతన 108 అంబులెన్సులు వచ్చాయి. నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉండగా వజ్రకరూరు మండలం మినహా మిగిలిన మండలాలకు గడిచిన కొన్ని నెలలుగా వివిధ కారణాలతో 108 అంబులెన్సులు అందుబాటులో లేకపోవడంతో క్షతగాత్రులు, రోగులకు అత్యవసర ప్రాథమిక వైద్య సేవలు అందక ఎదురవుతున్న ఇబ్బందులను వివరిస్తూ ఈనెల 29వ తేదీన 'వార్త'లో సవివరంగా "ఉరవకొండ నియోజకవర్గంలో నిలిచిన 108 అంబులెన్సుల సేవలు..!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో ఆగమేఘాలపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం స్పందించింది. ఉరవకొండ అంబులెన్స్ దాదాపు రెండున్న నెలల క్రితం రీ పేయింటింగ్ కోసం గుంటూరుకు (విజయవాడ) తీసుకెళ్లగా మరమ్మతులకు గురై తిరిగిరాని విషయం తెలిసిందే. నలుగురు కలిసి తోస్తే తప్ప స్టార్‌కాని పరిస్థితుల్లో ఉన్న విడపనకల్లు అంబులెన్స్, 8 నెలలుగా చెడిపోయి మూలనపడిన బెలుగుప్ప అంబులెన్సుల స్థానంలో నూతన 108 అంబులెన్సులు రాగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రీ పెయింట్ తరువాత కూడేరు అంబులెన్సు రానున్నట్లు సమాచారం.

# ఉరవకొండలో అట్టహాసంగా డివిజినల్‌స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలు

-ఆసక్తికరంగా కొనసాగిన షటిల్ బాడ్మింటన్, ఖోఖో, యోగా పోటీలు

ఉరవకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త


పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న కో ఆర్డినేటర్ నాగరాజు


కప్పును అందుకొంటున్న క్రీడాకారులు

ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి క్రీడాపోటీలు అట్టహాసంగా జరిగాయి. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల విద్యాధికారులు హెచ్. ఈశ్వరప్ప, వి. రమాదేవి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విహెచ్‌బి. షాషావలి, పోటీల డివిజనల్ కో ఆర్డినేటర్ నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరుకాగా కార్యక్రమానికి ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. షటిల్ బాడ్మింటన్, ఖోఖో, యోగా అంశాల్లో పోటీలు జరుగగా వివిధ మండలాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చి గెలుపొందిన క్రీడాకారులు, జట్లకు కప్పులు, వ్యక్తిగత మెడల్స్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కాశీ విశ్వనాథ్, అశ్రఫ్, మారుతీప్రసాద్, రాఘవేంద్ర, ప్రభాకర్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

# పలు పంచాయితీలలో కోటిసంతకాల సేకరణ-జడ్పిటిసి డిసి అశోక్

సోమందేపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త


కోటి సంతకాల కార్యక్రమంలో డి సి జడ్పిటిసి అశోక్ కుమార్

వై.యస్.ఆర్ సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన మేరకు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్ ఆదేశాల మేరకు ఇవాళ మండలమునకు చెందిన వెలిదడకల గ్రామపంచాయతీలో కన్వీనర్ గజేంద్ర ఉప కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా మద్దతు కోరుతూ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయాలని ప్రస్తుత ప్రభుత్వం శ్రీకారం చుట్టడంపై వైయస్సార్ పార్టీ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు సేకరించి గవర్నర్కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా మద్దతుతో సమాచారాన్ని సంతకాల రూపంలో తెలియ జేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దీ.ది.అశోక్ కుమార్, వైస్ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు తుంగోడు నారాయణరెడ్డి, నియోజకవర్గం బూత్ కన్వీనర్ షేక్ ఇమామ్ వలి, సోమందేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు మంజునాథ్, సర్పంచ్ నిర్మలమ్మ, తుంగోడు గ్రామపంచాయతీ అధ్యక్షులు ఓబులరెడ్డి, వెలిదడకల గ్రామపంచాయతీ అధ్యక్షులు మంజునాథరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రవీంద్రరెడ్డి, జయరాం, మద్దిలేటి, వెంకటశివ రెడ్డి, తిమ్మరెడ్డి, తిప్పన్న, అంజి ,సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ స్టేట్ బ్యాంకులో బూదిలి విద్యార్థులు

-ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా...స్టేట్ బ్యాంకు సందర్శించిన బూదిలి విద్యార్థులు

గోరంట్ల, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఒకేషనల్ విధానంలో భాగంగా బెస్ట్ సబ్జెక్టు గురించి తెలుసుకునేందుకు ఇండస్ట్రియల్ విజిట్ పేరుతో ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు బ్యాంకు లావాదేవీలపై గురువారం అవగాహన కల్పించారు. మండలంలోని బూదిలి హై స్కూల్‌కు చెందిన 8, 9, 10వ తరగతి విద్యార్థులకు గోరంట్ల పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంకులో బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఆధ్వర్యంలో ఫామ్స్ ఎలా ఫిలప్ చేయాలి, నగదు లావాదేవీలు ఎలా చేయాలి, బ్యాంకు రుణాలు ఎలా మంజూరు చేస్తారు ఇలా అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్స్ యమునాబాయి, ప్రమీల, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


బ్యాంకులో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

# జిల్లాలో ఆరు నియోజకవర్గాల నుంచి మాక్ అసెంబ్లీకి

6 మంది విద్యార్థులు ఎంపిక..

కొత్తచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త


మాక్ అసెంబ్లీకి పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ఎంపికైన జి .నిషిత అభినందిస్తున్న విద్యాశాఖ అధికారులు దృశ్యం

విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు నాయకత్వ లక్షణాలు పై అవగాహన కల్పించేందుకు నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం మాక్ అసెంబ్లీ ని ఏర్పాటు చేయనుందని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు వీటిలో భాగంగా విద్యార్థులకు ఇప్పటికే మండస్థాయిలో విద్యార్థులకు వివిధ విభాగాల పై వ్యాసరచన , వక్తృత్వ , క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. మండల స్థాయి నుంచి ఈనెల 29, 30 తేదీల్లో నియోజకవర్గ కాన్స్టిట్యూషన్ డే కాంపిటీషన్ ను కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలు ర ఉన్నత పాఠశాలలో గురువారం పోటీలు నిర్వహించారు ఒక్కొక్క నియోజకవర్గ నుంచి ఒక్కొక్క విద్యార్థిని మాక్ అసెంబ్లీకి ఎంపిక చేయడం జరిగింది పుట్టపర్తి నియోజకవర్గం నుంచి కొత్తచెరువు మండలం తలమర్ల జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థి జి నిషిత ఎంపికయ్యారు. మడకశిర నియోజకవర్గం నుంచి హరే సముద్రం జడ్పీహెచ్ఎస్ నుంచి పదవ తరగతి విద్యార్థిని సి ఆర్ శిరీష, పెనుగొండ నియోజకవర. రో ద్దం మండలం, కోగిర జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థి జయవర్ధన్ ఎంపికయ్యారు హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండలం పు లమతి జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థిని జి మేఘన, ఎంపికయ్యారు, కదిరి నియోజకవర్గ నంబూ ల పూలకుంట మండలం నంబుల పూలకుంట జడ్.పి.హెచ్.ఎస్ పదవ తరగతి విద్యార్థిని ఆర్.విష్ణవి ఎంపికయ్యారు. ధర్మవరం నియోజకవర్గం ధర్మవరం పట్టణంలో బిఎస్సార్ ఎంపీ యల్ హెచ్ఎస్ సంజయ్ నగర్ 9వ తరగతి. విద్యార్థి పి. జస్వంత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీకి ఎంపికన విద్యార్థులను డిఇఒ, ఎంఈఓలు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ హెచ్‌ఎంగోపాల్, మండల విద్యాశాఖ అధికారులు జయచంద్ర శేఖర్ నాయుడు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

గుత్తి, అక్టోబర్ 30 ప్రభాతవార్త


విద్యార్థులకు చట్టం పట్ల అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మాదకద్రవ్యాలు వినియోగిస్తే తీవ్ర దుష్పరిమాణాలు ఉంటాయని, యువత తమ భవిష్యత్తును చేతులారా పాడు చేసుకోవద్దని ఎస్ఐ సురేష్‌బాబు, జిల్లా ఈగల్ సెల్ ఇన్‌చార్జ్ ఎస్ఐ హనుమంతు పేర్కొన్నారు. స్థానిక మహర్షి దయానంద గురుకులంలో గురువారం విద్యార్థులకు ఎన్‌డిపిఎస్ చట్టం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాలను వినియోగించడం వల్ల తమ జీవితాలు కుటుంబాలు నాశనమవుతాయని విద్యార్థులకు హితవు పలికారు. ఈగల్ సంస్థ ద్వారా టోల్ ఫ్రీ నెంబర్ 1972 72కు మాదకద్రవ్యాల సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

# 2వ రోజు కొనసాగిన శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు

గుంతకల్లు, అక్టోబర్ 30 ప్రభాతవార్త


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రసిద్ద పుణ్యక్షేత్రం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి రాజగోపురముల శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు 2వ రోజు కొనసాగాయి. గురువారం ఉదయం యాగశాలలో చతుర్వేద పారాయణము, నిత్యారాధన, సేవా కాలము, ద్వార తోరణ పూజ, ఉప కుంభారాధన, రామాయణ పారాయణ, అగ్నిముఖము, మూల మంత్ర హావనము, సుదర్శన అభిషేకము, పరివార ప్రాయశ్చిత్త పవనము, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం, ఉపకుంభారాధన, అగ్నిముఖము, 18 కలశముల శయాది వాసము, పూర్ణాహుతి, మంగళ శాసనంతో పాటు, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి మేడేపల్లి విజయరాజు, అనువంశిక ధర్మకర్త కె.సుగుణమ్మ, ప్రధాన అర్చకులు కె.రాఘవాచార్యులు, వేద పండితులు, ఋత్వికులు అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లేగ దూడలకు...కాషాయ దళం రక్షణ

-గోరంట్ల మార్కెట్ యార్డులో...ఆగని ఆవు దూడల అక్రమ రవాణా -కర్ణాటకకు తరలిపోతున్న దూడలను అడ్డుకొని...గోశాలకు అప్పగించిన వైనం

గోరంట్ల, అక్టోబర్ 30 ప్రభాతవార్త


దూడల రవాణా వాహనాన్ని అడ్డుకున్న బిజెపి నాయకులు

తల్లి గర్భం నుంచి జన్మించి అప్పుడప్పుడే భూమిపై నడక నేర్చుకొని జీవిస్తున్న లేగ దూడలను మాంసం కోసం విక్రయించి అక్రమ రవాణాకు పూనుకుని కర్ణాటకకు తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకుని అందులోని లేగదూడలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లి రవాణాదారులపై చర్యలు తీసుకునే విధంగా రాజీలేని పోరాటం చేశారు గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు. ప్రతి గురువారం గోరంట్ల పట్టణంలోని మార్కెట్ యార్డులో రైతుల పశువుల సంత జరుగుతున్న నేపథ్యంలో కర్ణాటక ప్రాంతానికి చెందిన కొందరు దళారులు పశు మాంస విక్రయం ఆవులను లేగదూడలను కొనుగోలు చేసి నిబంధనలకు విరుద్ధంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారన్న సమాచారం మేరకు గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ కన్వీనర్ బొట్టు శ్రీనివాసులు తదితరుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డుపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణాటక ప్రాంతానికి చెందిన ఆరు లేగదూడలను నిర్బంధించి తరలించడాన్ని గమనించిన నాయకులు వాటిని స్వాధీనం చేసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. దీంతో స్థానిక సిఐ బోయ శేఖర్ రవాణా దారులపై చర్యలు తీసుకునే విధంగా ఉపక్రమిస్తూ పట్టుకున్న లేగదూడలను గుమ్మయ్యగారిపల్లి వద్ద గల మారెమ్మ ఆలయ గోశాలకు అప్పగిస్తూ ఆలయ చైర్మన్ దేవిస్వామికి ఆ లేగదూడలను అందజేశారు. ఇటీవల కొంతకాలంగా మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్‌కు వెళ్లే కొందరు వ్యక్తులు బహిరంగంగా పశుమాంస విక్రయం కోసం ప్రత్యేక షెడ్లలో మాంసం విక్రయాలు చేస్తున్నారన్న స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు బిజెపి నాయకులు ఆ ప్రాంతాన్ని సందర్శించి బహిరంగంగా ఏర్పాటు చేసిన షెడ్లను మరో ప్రాంతానికి తరలించాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామని బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ మాంసం విక్రయిదారులకు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర, వెంకటాచలం, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 30-10-2025 PM 10:36 Page 1



## ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు సన్మానం

-పంచాయతీల రికాటగరైజేషన్, పంచాయతీ కార్యదర్శుల పేరు మార్పు నిర్ణయంపై కృతజ్ఞతలు



ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను గురువారం ఉరవకొండలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, పరిపాలన అధికారి శ ంకర్, డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులు షాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలో పర్యటించడానికిగాను మంత్రి ఉరవకొండకురాగా మర్యాదపూర్వకంగా కలిసి వారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలను రికాటగరైజేషన్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులకు త్వరితగతిన పదోన్నతులు కల్పించడమే కాకుండా పంచాయతీ కార్యదర్శి పేరును పంచాయతీ అభివృద్ధి అధికారిగా మారుస్తూ మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంపై మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎంబీఏ సీట్లు పొందిన వారికి ఎన్నో ఉచిత సదుపాయాలు

-పుట్టపర్తి సాంస్క్రిట్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాదర్‌వలీ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాదర్ వలీ

ఉరవకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త

ఎంబీఏ ఎంట్రెన్స్ పరీక్ష రాసి తమ సంస్థలో సీటు సాధించిన విద్యార్థులకు ఎన్నో ఉచిత సదుపాయాలు కల్పించడం జరుగుతోందని పరీక్ష రాయడానికి సన్నద్ధం కావాలని పుట్టపర్తి సాంస్క్రిట్ బిజినెస్ స్కూల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాదర్‌వలీ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల వాణిజ్య శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఎంబీఏ ప్రవేశ పరీక్ష గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి నీలి వెంకటేశులు అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాదర్‌వలీ మాట్లాడుతూ ఎంబీఏ ప్రవేశ పరీక్షను బాగా రాసి సీటు పొంది ఉచిత సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తమ సంస్థలో ఎంబీఏతోపాటు సాఫ్ట్‌వేర్ కోర్సులైన పవర్ బిఐ, డేటా ఎనలిటిక్ ్ర నేర్చుకొని అధిక ప్యాకేజీతో ఉద్యోగాలు సంపాధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా॥జె.కృష్ణవేణి, ఎం.సుధాకర్, బి.రామాంజినేయులు, యు.సీతారాం గుప్త, డి.ప్రభాకర్, జె.నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోండి

-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీపీఎం వినతి



మంత్రి పయ్యావుల కేశవ్‌కు సమస్యలు వివరిస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త

తుఫాన్ల ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు అనేక చోట్ల చేతికొచ్చిన వేరుశెనగ పంటతోపాటు పూత దశలోవున్న కంది, పక్షం రోజుల వయసుగల పప్పు శెనగ పంటలకు నష్టం వాటిల్లిందని పంట నష్టంపై సమగ్ర విచారణ జరిపించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సీపీఎం పార్టీ కోరింది. పట్టణంలో పర్యటన నిమిత్తం మంత్రి గురువారం ఉరవకొండకు రాగా ఆయన్ను కలిసిన సీపీఎం పార్టీ మండలకార్యదర్శి ఎస్.మధుసూదన్, ప్రాంతీయకార్యదర్శి ఎ.రంగా రెడ్డి, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు బి.జ్ఞానమూర్తి తదితరులు ఈమేరకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ రైతుల వద్దవున్న తడిసిన పంటను ప్రభుత్వమే మద్దతు ధరతో కొనగోలు చేసేలా వ్యవసాయ మార్కెట్ యార్డును అభివృద్ధి చేయాలన్నారు. పట్టణంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని డ్రైనేజీలు లేకనే వర్షపు నీరు పారే మార్గంలేక అనేక కాలనీల్లో వర్షపునీరు ఇళ్లల్లోకి వెళుతోందని మంత్రికి వివరించారు.

## వైఎస్సార్‌పీపీ ప్రజా ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

-రాకెట్ల రచ్చబండ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 30 ప్రభాతవార్త



కోటి సంతకాల సేకరణ కార్యక్రమం దృశ్యం

వైఎస్సార్‌పీపీ ప్రజా ఉద్యమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి. సి.పి.వీరన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, పార్టీ పరిశీలకులు డి.సురేష్, కొరకొళ్ల గంగాధర్, పార్టీ రూరల్ మండల కన్వీనర్ జి.ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న అన్నారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా ప్రైవేటు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పార్టీ అధినేత, మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, విద్యార్థి విభాగం రాయలసీమ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వై.ప్రణయ్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని రాకెట్ల, మోపిడి గ్రామాల్లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరుగగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ అనుబంధ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల, మోపిడి గ్రామాల సర్పంచులు డి.శివమ్మ, సిద్ధప్ప, గ్రామ కమిటీల బాధ్యులు, అనుబంధ విభాగాల నాయకులు డి.నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కాగా రాకెట్ల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కె.రాజు, రైతు విభాగం అధ్యక్షుడిగా నెట్టెం సురేష్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా కురుబ గంగమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా పూజారి ఆనంద్, యువజన విభాగం అధ్యక్షులుగా బోయ సురేష్, ఎస్టీసెల్ అధ్యక్షులుగా చంద్రనాయక్, బీసీసెల్ అధ్యక్షులుగా జి.రామన్నను ఎన్నుకున్నారు.

## పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల అవగాహన కల్గి ఉండటం మంచిది



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఈశ్వరయ్య

గుమ్మఘట్ట అక్టోబర్ 30 ప్రభాతవార్త

పోలీసులు అమరవీరుల వారోత్సవాలు సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రము లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గుమ్మఘట్ట ఎస్సై ఈశ్వరయ్య విద్యార్థులు కు అవగాహన కల్పించారు వినియోగించే ఆయుధాలు, పరికరాల ప్రదర్శన పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని జిల్లా ఎస్సై ఈశ్వరయ్య అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21 వ తేదీ నుండీ 31 వ తేదీ వరకు విధినిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసుల జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుపుకోవడం దేశ వ్యాప్తంగా ఆనవాయితీగా వస్తోంది. భావిభావితరాల భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధి నిర్వహణలో పోలీసు వినియోగించే ఆయుధాలు, ఇతర సామగ్రి గురించి వారికి వివరించి ఆసక్తి పెంపొందిపచేస్తున్నాం. పోలీసు నిబద్దత, ఆయుధాలు, పరికరాలు, సాధనాలపై విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలపై అవగాహన కల్పించారు వాటి పనితీరు, ఎక్కడ ఎప్పుడు తయారు చేశారు, విధి నిర్వహణలో ఎలాంటి సందర్భాలలో వాడుతారో తెలియజేశారు. అసాంఘిక శక్తుల ఆటకట్టించడానికి, శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడే ఆయుధాల వినియోగం గురించి వివరించారు. వి హెచ్ ఎఫ్ హ్యాండ్ సెట్ ద్వారా పోలీసులు తమ విధుల్లో సమాచారాన్ని ఎలా ఇచ్చి పుచ్చుకుంటారో విద్యార్థులతో మాట్లాడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈశ్వరయ్య పోలీసు స్టేషన్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హిందువులకు క్షమాపణ చెప్పాలి

రాయదుర్గం అక్టోబర్ 30 ప్రభాతవార్త

మడకశిర ఎం.ఎల్.ఏ. ఎం.ఎస్. రాజు హిందువులకు క్షమాపణ చెప్పాలని రాయదుర్గం విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేశారు ఈ మేరకు గురువారం ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో జిల్లా ఉపాధ్యక్షులు దేవరెడ్లపల్లి రాజేష్ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఒక సమావేశంలో మాట్లాడుతు భగవద్గీత వల్ల ఎవరి జీవితాలు బాగు పడలేదని హేళన గా మాట్లాడటం సరికాదన్నారు ఇది హిందువుల మనోభావాలను దెబ్బ తీసేందుకు ఉద్దేశ పూర్వకంగా చేసిన వ్యాఖ్యలుగా విశ్వ హిందూ పరిషత్ పరిగణిస్తూ దీనిని తీవ్రంగా ఖండించారు భగవద్గీతపై గౌరవంలేని ఇలాంటి వారిని తిరుమల తిరుపతి దేవస్థానంలో సభ్యుడిగా నియమించడం సరైనది కాదని, ఇతనిని వెంటనే టిటిడి సభ్యుడిగా రాజీనామా చేయించాలని విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్నది. అంతే కాకుండా ఇతనిని తెలుగుదేశం పార్టీ నుండి కూడా సస్పెండ్ చేయాలని విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేశారు. కొంతమందికి హిందూ చేశారుగ్రంథాలపై హిందూ ధర్మం పై ఎలా పడితే అలా వ్యాఖ్యానించడం, హేళన చేయడం అలవాటుగా మారిందని, సనాతన ధర్మం అయిన హిందూ ధర్మం పై గౌరవం లేనందునే ఉద్దేశపూర్వకంగా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇకపై హిందూ సమాజం ఇలాంటివి సహించబోదని విశ్వ హిందూ పరిషత్ హెచ్చరిస్తున్నది.భగవద్గీత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎం.ఎల్.ఏ ఎం. ఎస్. రాజు గారు వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని, భగవద్గీతపై గౌరవం మరియు నమ్మకం లేదని పరోక్షంగా ప్రకటించినందున తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ సభ్యత్వానికి వెంటనే రాజీనామా చేయాలని లేని పక్షంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా హిందువులు అందరు ఏకమై ఆందోళనలు చేపడతామని విశ్వ హిందూ పరిషత్ హెచ్చరిస్తున్నది. ఈ సందర్భంగా రాయదుర్గం ప్రఖండ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ బజరంగ్దళ్ సంయోజక్ వగ్గా ఆంజనేయులు హాజరయ్యారు.

## విలువైన విజ్ఞానం కోసమే... విద్యార్థులకు...మంత్రి సవితమ్మ డైరీలు

-టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా హైస్కూల్ విద్యార్థులకు అందజేత



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

గోరంట్ల, అక్టోబర్ 30 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని వానవోలు ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తండ్రిగారైన కీర్తిశేషులు రామచంద్రారెడ్డి పేరిట నెలకొల్పిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమకూర్చిన డైరీలను టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వానవోలు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో



డైరీల పంపిణీలో పాల్గొన్న విద్యార్థులు

8,9,10 తరగతుల విద్యార్థులకు డైరీల పంపిణీ చేశారు. అనంతరం మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి మాట్లాడుతూ నాణ్యమైన విద్య విద్యార్థులకు అందినప్పుడే ఆ విద్యార్థుల భవిష్యత్తు బంగారం అవుతుందని భావించిన మంత్రి సొంత ఖర్చులతో విలువైన సమాచారం ఉన్న డైరీలను పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గల అన్ని ప్రభుత్వ హైస్కూల్ మరియు గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, పసుపులేటి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి జిలాన్, వాల్మీకి హరి, డీలర్ రాఘవనాయుడు, లక్ష్మినారాయణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపీ నేత అవినాష్ జన్మదిన వేడుకలు

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న టిడిపీ నాయకులు

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు టిడిపీ నేత దేవినేని అవినాష్ పుట్టినరోజు వేడుకలను కళ్యాణదుర్గం టిడిపీ కార్యాలయంలో గురువారం తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేస్తూ వారు సంబరాలు చేసుకున్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మామకు చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ పోటీలలో ప్రతిభ కనబరిచిన అభిజ్ఞ

అభిజ్ఞను అభినందించిన పాఠశాల అధ్యాపక బృందం



రాజ్యాంగ దినోత్సవ పోటీలలో ప్రథమ స్థానం గెలుచుకున్న అభిజ్ఞను అభినందిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం అక్టోబర్ 30 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవ వేడుకల సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఐదు మండలాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న కళ్యాణదుర్గం బాలికోన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని అభిజ్ఞ అద్భుతమైన ప్రతిభాపాటవాలను ప్రదర్శించి ప్రథమ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టే అవకాశం కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నవంబర్ 23,24,25 తేదీలలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ఒకరోజు అభిజ్ఞ పాల్గొనే అవకాశం రావడం గొప్ప విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అభిజ్ఞ సాధించిన అపురూపమైన విజయానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాప బృందం ఘనంగా సన్మానించి ప్రశంసల జల్లు కురిపించారు. అభిజ్ఞ ప్రభుత్వం బాలికోన్నత పాఠశాల కీర్తి పతాకాన్ని ఎగురవేసిందని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభిజ్ఞ మాట్లాడుతూ తల్లితండ్రులతోపాటు గైడ్ టీచర్ భాగ్యమ్మ అందించిన స్ఫూర్తి తన విజయానికి కారణమని హర్షధ్వనాల మధ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, విజయ కుమారి, ,మూర్తి, ప్రభావతి, ప్రశాంతి, నాగమణి, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, తలారి అభిజ్ఞ తండ్రి మరియు పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి..



మిడ్ డే మీల్స్ పరిశీలించి వారితో కలిసి భోజనం చేస్తున్న డీఈవో ఎంఈఓలు దృశ్యం

కొత్తచెరువు అక్టోబర్ 30 ప్రభాతవార్త.

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని డిఇఒ జి కృష్ణప్ప అన్నారు గురువారం కొత్తచెరువు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నరాజుపల్లి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బండ్లపల్లి పాఠశాలలను డీఈవో జీ కృష్ణప్ప ఎంఈఓ జయచంద్ర లు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ రెండు పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులతో అభ్యసిస్తున్న విద్యార్థులతో డిఇఒ సిలబస్ గురించి మరియు వారి ప్రోగ్రెస్ గురించి చర్చించడం జరిగింది. విద్యార్థులు నీతి1 మరియు నీతి2 పరీక్షల్లో సాధించిన ప్రగతిని గమనించారు. విద్యార్థులు పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలో తెలియ చేస్తూ విద్యార్థులకు ప్రేరణ కలిగించారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమై పిల్లల ప్రగతికి సంబంధించి పదవతరగతి సిలబస్ పూర్తి చేయుట గురించి మరియు విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయుట గురించి ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెన్నరాజు పల్లి లో మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భనలో జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు మండల విద్యాశాఖ అధికారి పి జయచంద్ర కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఐ న్యూస్ విలేకరికి తీవ్ర గాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిప్పేస్వామి

కళ్యాణదుర్గం అక్టోబర్ 30 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఐ న్యూస్ విలేకరిగా విధులు నిర్వహిస్తున్న తిప్పేస్వామి నిన్నటి రాత్రి ద్విచక్ర వాహనంలో అనంతపురం వెళుతూ బొలేరో వాహనాన్ని ఢీకొన్న సంఘటన లో ఎడమ కాలు విరిగి తీవ్రంగా గాయ పడ్డారు. ఈ నేపథ్యంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. స్థానిక ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఈ సంఘటన పట్ల స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికితీసుకువెళ్లి ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి పార్టీ సహాయం అందించేందుకు తన వంతుగా కృషి చేసినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలుస్తోంది. స్థానిక జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు తిప్పే స్వామి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## దేవాంగుల ఆణిముత్యం చందన మోహన్ రావు

చందన బ్రదర్స్ అధినేతకు నిమ్మల నివాళ్లు

గోరంట్ల అక్టోబర్ 30 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న నిమ్మల

వస్త్ర ప్రపంచంలో నూతన వరవడి సృష్టించిన దాన గుణ సంపన్నులు పేదల పాలిట పెన్నిధి ఎంతో మంది విద్యార్థులకు హాస్టల్ వసతి ఆర్థిక సహాకారం అందించిన మహా మనిషి చందన గ్రూప్స్ అధినేత వ్యవస్థాపకుడు కీర్తిశేషులు చందన మోహన్ రావు శివైక్యం 20వ అక్టోబరు 2025న పొందారు. దేవాంగ జాతి ఉన్నతికి ఎంతో సహాకారం అందించిన చందన మోహన్ రావుకు అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ ఆయన కుటుంబ సభ్యులు మరియు సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ. కుటుంబ సభ్యులకు ప్రత్యక్షముగా నిర్యాణము కార్యక్రమము హోటల్ దశపల్లాలో శ్రధాంజలి కార్యక్రము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శ్రీ సందర్భంగా నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ చందన మోహన్ రావు దేవాంగ కులంలో పుట్టి దేవాంగ ఖ్యాతిని దేశవ్యాప్తంగా వ్యాపింప చేశారని అంతేకాకుండా సిఎంఆర్ షాపింగ్ మాల్ చందన బ్రదర్స్ ఏర్పాటు చేసి ఎంతోమందికి ఉపాధి కల్పించాలని ఇలాంటి వ్యక్తి ఇక లేరు అని రాష్ట్ర దేవాంగ కుల బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు జీర్ణించుకోలేకపోతున్నారని ఇలాంటి వ్యక్తి మళ్లీ జన్మించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దేవాంగ కుల బాంధవులు. బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు హరీష్ బాబు స్పందన

ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం-హరీష్ బాబు

ధర్మవరంటౌన్, అక్టోబర్ 30 ప్రభాతవార్త



దుర్గా నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యపై తక్షణ చర్యలు

ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్ కాలనీ వాసులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యపై ఇటీవల ధర్మవరం పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి కాలనీ వాసులు వినతి పత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. మురుగునీరు నిల్వలు, కాలువలు సరిగా డ్రెయిన్ అవ్వకపోవడం వలన తలెత్తుతున్న దుర్వాసన, దోమల సమస్యలు, రహదారులపై నీరునిల్వలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు మంత్రికి తెలియజేశారు. ఈ అంశంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించి, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్‌బాబుని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు హరీష్‌బాబు గురువారం దుర్గానగర్‌లో డ్రైనేజ్‌పరిస్థితులను సమీక్షించారు. పరిశీలనలో ఆర్టీసీబస్టాండ్ లోపలఉన్న కాలువ మూసుకుపోవడం వలన నీరు బయటకు పారకపోవడం ప్రధాన కారణమని గుర్తించారు. ఆయన ఆర్టీసీ డిపో మేనేజర్, మునిసిపల్ కమిషనర్ మరియు సంబంధిత మునిసిపల్ అధికారులను సంప్రదించి, బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, కాలువను సక్రమంగా బయటి డ్రైనేజీ లైన్‌కు కనెక్ట్ చేసి నీటి పారుదల సవ్యంగా జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా హరీష్‌బాబు మాట్లాడుతూ, ప్రజలుఎప్పటినుంచో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రధాన లక్ష్యం. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం పట్టణ అభివృద్ధి దిశగా ప్రతి సమస్యకూ త్వరితగతిన స్పందించి పరిష్కారం చూపుతాం అన్నారు.

## అదనపు కట్నం కోసం వేధింపులపై భర్త, అత్తమామలపై కేసు నమోదు

ధర్మవరంటౌన్, అక్టోబరు 30 ప్రభాతవార్త

అదనపు కట్నం తరచూ మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారంటూ ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన సాకే కమలమ్మ భర్త, అత్తమామలపై పిర్యాదు చేసినట్టు టూటౌన్ సీఐ రెడ్డప్ప తెలి పారు. సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు... ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన సాకే కమలమ్మను ధర్మవరం పట్టణం మారుతీనగర్కు చెందిన సాకే వెంకటేశుఇచ్చి 2017లో వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.భర్త డ్రైవర్గా వెళ్తు, భార్య కమలమ్మ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిం చుకునూవారు. అయితే వివాహం అయిన ఏడాది తరువాత సాకే వెంకటేశ్ భార్య కమలమ్మతో తరచూ గొడవకు దిగేవాడు. అంతేకాకుండా తాగుడుకు బానిసై బయట వ్యక్తులతో రూ.50వేలు అప్పులు చేశారు. దీనికితోడు తరచూ భార్యను అనుమానిస్తూ అక్రమ సంబంధం మోపేవాడు. కమలమ్మను పుట్టింటికి వెళ్లి రూ..2 లక్షలు డబ్బులు తీసుకురావాలని, అందులో రూ.50వేలు అప్పులు తీర్చి మిగిలిన సొమ్మును తాగడానికి ఇవ్వాలని భర్తతోపాటు అత్తమామలు తరచూ మానసికంగా, శారీరకంగా వేధించేవారు. ఈ విషయాన్ని కమలమ్మ తల్లిదండ్రులకు చెప్పగా పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసిన వారిలో మార్పు రాలేదు.అలాగే వేధింపులకు గురిచేసేవారు. దీంతో ఆమె ఈ ఏడాది మార్చిలో పుట్టినిల్లు అయిన చిగిచెర్లకు తన పిల్లలతోకలిసి వెళ్లిపోయింది. అయినా వేధింపులకు భర్త, అత్తమామలు గురిచేసేవారు. దీంతో ఆమె గురువారం టూటౌన్ పోలీసులకు భర్త, అతమత,మామలు వేధింపులకు గురిచేస్తున్నారని పిర్యాదు చేసింది. ఆమె పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు సీఐ రెడ్డప్ప తెలిపారు.

## ఎన్ ఎన్ ఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిబిరాలు

కళ్యాణదుర్గం టౌన్ ,అక్టోబర్ 30, ప్రభాతవార్త



మెక్కలు నాటుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం మండలం గోళ్ళ గ్రామంలో ఆరవ రోజు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ హర్షలత మాట్లాడుతూ సమస్త జీవరాసులకు ప్రకృతి జీవనాధారం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శేషయ్య, సూర్య నాగిరెడ్డి ,శ్యాం ప్రసాద్, ఎన్ ఎస్ ఎస్పిఒ శ్రీధర్ , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఓపెన్ పోలీస్ హౌస్

గుత్తి, అక్టోబర్ 30 ప్రభాతవార్త



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ పోలీస్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్‌బాబు విద్యార్థులకు పోలీసులు వినియోగించే పరికరాలు, ఆయుధాల వినియోగం తదితర అంశాల గురించి వివరించారు. అదేవిధంగా పోలీసుల విధులు, ఎఫ్ఐఆర్ నమోదు, విద్యార్థి అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిర్రాజుకాలనీ సమస్యలపై బీజేపీ చొరవ

ధర్మవరంటౌన్, అక్టోబరు 30 ప్రభాతవార్త



గిర్రాజుకాలనీలో పూడకపోయిన డ్రైనజీని పరిశీలిస్తున్న హరీశ్ బాబు

పట్టణంలోని గిర్రాజుకాలనీలో బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు గురువారం పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్థానిక బీజేపీ నాయకులు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రిసత్య కుమార్యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి ఆదేశాల మేరకు హరీశ్ బాబు కాలనీని సందర్శించారు. ప్రజలతో కలిసి కాలనీలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకున్నారు. వర్షాకాలంలో నిల్వ ఉండటం వల్ల నీటి సమస్య, పాడైపోయిన రహదారులు, డ్రైనేజీలను పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. కాలనీలోని రహదారుల మరమత్తు, డ్రైనేజీ ఏర్పాటు, జంగిల్ క్లియరెన్స్ పనులు అత్యవసరంగా ప్రారంబించాలన్నారు.

